క్లుప్తంగా

వలంటీర్లకు వందనం రేపు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వలంటీర్లకు వందనం కార్యక్రమం మండలంలోని సచివాలయాల వలంటీర్లకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రవీంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు వలంటీర్ల వందనం

సైదాపురం: మండలంలోని చాగణం ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లకు వందనం కార్యక్రమం బుధవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వలంటీర్లందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.

న్యాయమూర్తిని కలిసిన ఆర్డీఓ


న్యాయమూర్తికి ప్లాంట్‌ను అందజేస్తున్న ఆర్డీఓ

గూడూరు: స్థానిక రెండవ పట్టణంలోని కోర్టులో న్యాయమూర్తి మురళీధర్‌ను, ఆర్డీఓ కిరణ్‌కుమార్ మంగళవారం ఇండోర్ ప్లాంట్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనతో భూసేకరణకు సంబంధించిన సమస్యలు, రెవెన్యూపరమైన సమస్యలపై చర్చించారు.

విజయవంతం చేద్దాం

సైదాపురం: 50 డేస్ గో టూ విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు మంగళపూరు సురేష్ పిలుపునిచ్చారు. సైదాపురంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

గూడూరు: భవన నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ అల్లెయ్య, ఎన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక షాదీ మంజిల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ 8వ మహాసభలు మంగళవారం జరిగాయి. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. శివకుమార్ పాల్గొన్నారు.

కరిమాణిక్యస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


అంకురార్పణ పూజలు

నాయుడుపేటటౌన్: తుమ్మూరులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కరిమాణిక్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం రాత్రి టీటీడీకి చెందిన వేదపండితులు అంకురార్పణ పూజలు చేసి ప్రారంభించారు. టీటీడీ ఆలయ ఇన్‌స్పెక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

కోట: కొత్తపాళెం గ్రామ సమీపంలోని పొలాల్లో పేకాట స్థావరంపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. ఆరురుగు జూదరులను అరెస్ట్ చేసి రూ.5,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పుల్లారావు తెలిపారు.

తండ్రి బాటలోనే తనయుడు


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, నేతలు

- సంక్షేమానికి పెద్దపీట
- గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు
- జగనన్న నాలుగేళ్ల పాలనపై సంబరాలు

గూడూరు: జనరంజక పాలన అందించిన దివంగత నేత వైఎస్సార్ పాలనను తలపించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శాంతినగర్ కూడలి ప్రాంతంలోని వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్ కుమార్, తాళ్లూరు శ్రీనివాసులు, శీకిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరసయ్య, మురళి, చంద్రమోహన్‌రెడ్డి, అజీజ్, అల్తాఫ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శోభారాణి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు...

ఓజిలి: సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మానమాలలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన 98 శాతం హామీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. సర్పంచ్ ఉచ్చూరు జీవనారెడ్డి, నాయకులు హరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబును జనం నమ్మేస్థితిలో లేరు


సేవారత్న వలంటీర్లను సన్మానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

డక్కిలి: చంద్రబాబును జనం నమ్మే పరిస్థితుల్లో లేరని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డక్కిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమానికి రామ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలో 14 గ్రామ సచివాలయాల వారీగా మండల వ్యాప్తంగా సేవామిత్ర 196 మందిని, సేవారత్న ఐదుగురితో కలిపి మొత్తం 201 మంది వలంటీర్లను శాలువకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటై నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా లోకేష్‌ను ఎమ్మెల్సీ చేసి రాష్ట్రానికి సేవ చేసినట్లు చంద్రబాబు చెప్పారన్నారు. తాను అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలికి నేడు ఆలోచనలో పడ్డారని ఎద్దేవా చేశారు. మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు నెరవేర్చలేని హామీలు ఇస్తున్నట్లు తెలిపారు. మహానాడులో తొలి మ్యానిఫెస్టో కింద హామీలు ఇచ్చినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, స్తంభాల గిరీశ్వరయ్య ఆలయ చైర్మన్ ప్రకాశంనాయుడు, సర్పంచ్ వేమక్క, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటరమణమ్మ, నేతలు మాదిరెడ్డి మునిరామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, డీఎల్‌డీఓ వాణి, ఎంపీడీఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాలతో సమగ్రాభివృద్ధి


సచివాలయ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు రూరల్: సచివాలయ వ్యవస్థతో గ్రామాల సమగ్రాభివృద్ధి జరిగిందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. వింధూరులో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంగళవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ప్రజలకు పాలనా పరంగా మరింత చేరువయ్యేలా దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. తహసీల్దార్ లీలారాణి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీపీ గురువయ్య, జెడ్పీటీసీ యామిని, మండల కన్వీనర్ మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీహరి, సర్పంచ్ మస్తానయ్య, పార్టీ నేతలు ఎద్దల నరేంద్రరెడ్డి, కోడూరు మీరారెడ్డి, శంకరరెడ్డి, అబ్దుల్లా, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

గూడూరు: పేకాట స్థావరాలపై దాడులు చేసి ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.4,800 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని కలవకొండ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న కలవకొండ, తిక్కవరం ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. దాడిలో కిరణ్‌సింగ్, రమేష్, రాంప్రసాద్, ఆనందబాబు, రవీ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన


కొత్తచెరువులో బుక్‌లెట్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఓజిలి: జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. కొత్తచెరువు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో నాయకులు కలసికట్టుగా పనిచేసి మళ్లీ జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రజనీకాంత్, కార్యదర్శి సత్యనారాయణ, జెడ్పీటీసీ జి. రవీంద్రరాజు, సర్పంచ్ ఎస్. మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కుర్రా భాస్కర్ రెడ్డి, రమేష్‌రెడ్డి, అంకయ్య, మాజీ మండల కన్వీనర్ బాబురెడ్డి, కుందాం పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారామిరెడ్డి, కనుమూరు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నివేదికలు సిద్ధం చేస్తాం


ఆక్వా రైతులతో సమావేశమైన ఆర్డీఓ

గూడూరు: ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తించేలా చూసేందుకు గ్రామసభలు నిర్వహించి, నివేదికలను ఎంపీ, ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆర్డీఓ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఎంపీ గురుమూర్తి ఆదేశాల మేరకు నియోజవర్గంలోని ఆక్వా రైతులు, అధికారులతో మంగళవారం ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. మత్స్యశాఖ ఏడీ బాషా, ఆక్వా రైతులు భక్తవత్సలరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గాయపడ్డ వ్యక్తి మృతి

సైదాపురం: విద్యుదాఘాతానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందాడు. ఆదూరుపల్లికి చెందిన మందపాటి సుబ్బారామబాబు(58) ఈనెల 27న తన తోటలో ప్రమాదశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. గాయపడ్డ అతన్ని చెన్నైకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

వలంటీర్ల సేవలు బాధ్యతాయుతం


వలంటీర్లకు సన్మానం

పెళ్లకూరు: వలంటీర్ల సేవలు బాధ్యతాయుతమని సర్పంచ్ పెళ్లూరు షర్మిళ అన్నారు. మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా పాలచ్చూరు పంచాయతీ కార్యాలయంలో వలంటీర్లను శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, కార్యదర్శి వసంత్‌కుమార్, వీఆర్వో రమేష్, వైఎస్సార్‌సీపీ నేతలు పెళ్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు సతీష్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వీర్రాఘవయ్య పాల్గొన్నారు.

ఇసుక రీచ్ వద్దంటూ నిరసన


నిరసన తెలుపుతున్న రైతులు

నాయుడుపేట: మండలంలోని మడఫలం గ్రామం వద్ద మంగళవారం స్వర్ణముఖినదిలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రైతులు నిరసనకు దిగారు. ఇసుకను తరలించేందుకు సిద్ధపడితే దేనికైనా సిద్ధపడతామని రైతులు హెచ్చరించారు. స్వర్ణముఖి నది వద్దకు చేరుకున్న తహసీల్దార్ రాజేంద్ర రీచ్‌కు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. రైతులు విజయులురెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా పొగాకు నియంత్రణ చట్టం

గూడూరు: పొగాకు నియంత్రణ చట్టం సీఓపీటీఏ యాక్ట్ 2003ని పకడ్బందీగా అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ మోహన, బిందు తెలిపారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న వారికి జరిమానా విధించడమేకాకుండా, వారికి అవగాహన కల్పించారు. అనంతరం పలు దుకాణాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలున్న ప్రాంతాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తులు విక్రయించేవారికి జరిమానాలు విధించారు. అలాగే వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పి.లలిత, కమ్యూనిటీ ఆర్గనైజర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి


మాట్లాడుతున్న ఎల్‌డీఎం సుభాష్

నాయుడుపేటటౌన్: బ్యాంకర్లు రైతులకు విరివిగా రుణాలు మంజూరుచేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మంగళవారం మండల పరిధిలోని అన్ని బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

దొరవారిసత్రం: పూలతోట సచివాలయం పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి ఉపాధి పనులు చేయని వారి పేర్లను మస్టర్లలో నమోదు చేసి సొమ్ముచేసుకుంటున్నారని పూలతోటమిట్ట గ్రామానికి చెందిన ఎస్సీలు తిరుపతి జిల్లా కలెక్టర్, పీడీ, స్థానిక ఎంపీడీఓకు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా మంగళవారం వెలుగుచూసింది. ఈమేరకు ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై మూడు రోజులుగా సంబంధిత ఉపాధి అధికారులు విచారణ చేస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తామని ఏపీఓ విజయ్‌భాస్కర్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓజిలి: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరెడ్డిపాళెం గ్రామానికి పులికొండ కోటయ్య(48) మంగళవారం మృతి చెందాడు. కోటయ్య 27న ఓజిలి క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. గాయపడ్డ అతన్ని నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

హక్కులపై అవగాహన ఉండాలి

చిల్లకూరు: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ అబ్జుతుల్లాఖాన్ తెలిపారు. బూదనం గ్రామంలోని గిరిజన కాలనీలో మంగళవారం పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యుడు వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పరంధామరెడ్డి, చిరంజీవి, భైరప్ప, భాస్కర్, వీఆర్‌ఓ భాస్కర్ పాల్గొన్నారు.

జనసేన ఫ్లెక్సీల రాజకీయం

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతూ పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సహించలేని జనసేన పార్టీ నేతలు మంగళవారం ఫ్లెక్సీల రాజకీయానికి తెరలేపారు. వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను తొలగించాలంటూ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనసేన నాయకుడు జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాశీపేటలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు వారిస్తున్నా వారితో వాగ్వివాదానికి దిగారు. పట్టణంలో పలుచోట్ల వారు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో మున్సిపల్ సిబ్బంది అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించారు.

జనసేన నాయకులపై ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వెంకటగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులను కించపరుస్తూ ఫ్లెక్సీలను వేసిన జనసేన నాయకుడు వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని వెంకటగిరి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, మహిళా ప్రజాప్రతినిధులు వేర్వేరుగా ఎస్‌ఐ నరసింహరావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్.బాలయ్య, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు, నేతలు చిట్టేటి హరికృష్ణ, ధనియాల రాధమ్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, నేతలు యస్దానీబాషా, పులిప్రసాద్‌రెడ్డి, చింతపట్ల మురళి, శ్రీనివాసులురెడ్డి, వహీదా, మల్లీశ్వరి, సుభావలి, సతీష్,గణేష్‌రెడ్డి, చిన్నా, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి ఖర్చులపై గ్రామసభలు

చిల్లకూరు: ఉపాధి హామీ పలు పనులకు సంబంధించి ఎంత నిధులు ఖర్చు, పనుల్లో నాణ్యతపై తనిఖీలు చేపట్టిన ఆడిట్ బృందం ఆయా గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను గ్రామసభల ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు. తూర్పుకనుపూరులో గత ఏడాది చేపట్టిన పనుల వివరాలను సర్పంచ్ నాగమ్మ ఎదుట వివరాలను వెల్లడించారు. అలాగే తిప్పగుంటపాళెంలో సర్పంచ్ సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలు వివరాలను వెల్లడించారు.